అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 19, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :243 | పేజీలు :06



6

రాజకీయాలు లేకుండా
## ప్రజాస్వామ్యం లేదు..
తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి



4

బుగుల్లోని జాతర
## హుండీ లెక్కింపు




4

కాళన్న
# యాదిలో..

- హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం
- జాతికి అంకితమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కళాక్షేత్రం ప్రాంగణంలో ప్రజాకవి విగ్రహావిష్కరణ
- హాజరైన మంత్రులు, ప్రజాప్రతినిధులు
- కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు హర్షం

హన్మకొండలో అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేర కళాక్షేత్రం ఓరుగల్లులో కొలువుతీరింది. కాళోజీ పేరుతో నిర్మించిన కళా ప్రదర్శనల నిలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కాళోజీ నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

—అక్షరదర్బార్, హన్మకొండ

ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవం
## తొలి సభ సక్సెస్

- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు.. కాంగ్రెస్ శ్రేణులు
- కిక్కిరిసిన హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం
- ఉత్తేజం నింపిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం..
- కేసీఆర్, కిషన్‌రెడ్డిపై సీఎం మాటల తూటాలు..
- బీఆర్ఎస్ కలువు మొక్కను తెలంగాణలో మొలవనీయనని ఛాలెంజ్
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నయా జోష్
- విజయోత్సవ సభకూ దూరంగా ఎమ్మెల్యే దొంతి..
- మీటింగ్‌కు జన సమీకరణ చేసిన మాధవరెడ్డి

2



ఆరంభం
# అదుర్స్

ఓరుగల్లు మూడు రంగులమయమైంది. హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం జనసంద్రమైంది. కాంగ్రెస్ జెండాల రెపరెపలతో త్రినగరి సందడిగా మారింది. జై కాంగ్రెస్... జై రేవంత్.. నినాదాలతో ఇందిరా మహిళా శక్తి సభ ప్రాంగణం మార్మోగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఓరుగల్లు వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవం తొలి సభ విజయవంతమైంది. హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వేలాది జనంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళలు తరలివచ్చారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. కేసీఆర్, కిషన్‌రెడ్డిపై మాటల తూటాలు పేల్చడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. విజయోత్సవ సభ నేపథ్యంలో వరంగల్, హన్మకొండ, కాజీపేటలోని రహదారులపై ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండాల రెపరెపలు కన్పించాయి. సీఎంకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన హోర్డింగులు, ఫ్లెక్సీలు, కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా, అందరూ ఊహించినట్లే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీఎం సభకు దూరంగా ఉన్నారు. నియోజకవర్గం నుంచి జనాన్ని తరలించినప్పటికీ తాను మాత్రం హాజరుకాలేదు. విజయోత్సవ సభను సక్సెస్ చేసేందుకు శనివారం హన్మకొండలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన సమావేశానికి దొంతి గైర్హాజర్ అయిన సంగతి తెలిసిందే.

—అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



## మాటిస్తున్నా.. మాఫీ చేస్తా..

- ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం
- రైతులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా..
- ఉత్తర తెలంగాణకు తలమానికంగా వరంగల్
- మామునూర్ ఎయిర్ పోర్టుతో మరింత అభివృద్ధి
- ఇందిరమ్మ రాజ్యంలో పేదలు, మహిళలకు సంక్షేమ ఫలాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?
- ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి

03

కాంట్రాక్ట్ ఉద్యోగులకు
## బిగ్ షాక్

- జీవో నంబర్ 16 రద్దు..
- గత ప్రభుత్వం జారీచేసిన ఆర్డర్ రాజ్యాంగ విరుద్ధం
- క్రమబద్ధీకరణపై హైకోర్టు సంచలన తీర్పు
- ఆందోళనలో 5,544 ఉద్యోగులు..

4

మంగళవారం
19.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక





# ఆరంభం అదుర్స్

- ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవం తొలి సభ సక్సెస్
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు.. కాంగ్రెస్ శ్రేణులు
- కిక్కిరిసిన హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం
- ఉత్తేజం నింపిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం..
- కేసీఆర్, కిషన్‌రెడ్డిపై సీఎం మాటల తూటాలు..
- బీఆర్ఎస్ కలుపు మొక్కను తెలంగాణలో మొలవనీయనని ఛాలెంజ్
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నయా జోష్
- విజయోత్సవ సభకూ దూరంగా ఎమ్మెల్యే దొంతి..
- మీటింగ్‌కు జన సమీకరణ చేసిన మాధవరెడ్డి

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఓరుగల్లు మూడు రంగులమయమైంది. హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం జనసంద్రమైంది. కాంగ్రెస్ జెండాల రెపరెపలతో త్రినగరి సందడిగా మారింది. జై కాంగ్రెస్... జై రేవంత్.. నినాదాలతో ఇందిరా మహిళా శక్తి సభ ప్రాంగణం మార్మోగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఓరుగల్లు వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవం తొలి సభ విజయవంతమైంది. హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వేలాది జనంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళలు తరలివచ్చారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. కేసీఆర్, కిషన్‌రెడ్డిపై మాటల తూటాలు పేల్చడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. విజయోత్సవ సభ నేపథ్యంలో వరంగల్, హన్మకొండ, కాజీపేటలోని రహదారులపై ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండాల రెపరెపలు కన్పించాయి. సీఎంకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన హోర్డింగులు, ఫ్లెక్సీలు, కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా, అందరూ ఊహించినట్లే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీఎం సభకు దూరంగా ఉన్నారు. నియోజకవర్గం నుంచి జనాన్ని తరలించినప్పటికీ తాను మాత్రం హాజరుకాలేదు. విజయోత్సవ సభను సక్సెస్ చేసేందుకు శనివారం హన్మకొండలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన సమావేశానికి దొంతి గైర్హాజర్ అయిన సంగతి తెలిసిందే.

## రూ. 6వేల కోట్లతో వరంగల్ అభివృద్ధి

వరంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ. 6వేల కోట్లకు పైగా నిధులతో హైదరాబాద్‌కు ధీటుగా ప్రత్యేక ప్రణాళికలతో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఉత్తర తెలంగాణపై ప్రత్యేక దృష్టిపెట్టామని, ఓరుగల్లు అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి చెందినట్లేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవం బహిరంగ సభలో ప్రసంగించిన రేవంత్ ఓరుగల్లు అభివృద్ధితోపాటు ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజల ముందుంచారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, ప్రతిపక్షాల మాయలో రైతులు పడొద్దని అన్నారు. తెలంగాణలోని ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు కాళ్లలో కట్లె పెడుతున్నారని, అభివృద్ధిని అడ్డుకుంటే జైల్లో ఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని రేవంత్ హెచ్చరించారు.

## కేసీఆర్, కిషన్ రెడ్డికి సవాల్..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ గడ్డ మీది నుంచి సవాల్ చేస్తున్నా కేసీఆర్... బీఆర్ఎస్ కలుపు మొక్కను ఇక తెలంగాణలో మొలవనివ్వనని ఛాలెంజ్ చేశారు. ఇప్టికైనా కేసీఆర్ ప్రజల్లోకి రావాలని, అసెంబ్లీలో కుర్చీ ఖాళీగా ఉందని.. నువ్వో . నేనో తేల్చుకుందామని సవాల్ విసిరారు. కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలు అన్ని తనకు తెలుసని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి ఇద్దరూ ఒక్కటేనని, కిషన్‌రెడ్డికి తెలంగాణలో ఉండే అర్హత లేదని, గుజరాత్‌కు పోయి మోడీకి గులాంగిరీ చేసుకోవాలన్నారు. తన ఆఖరి శ్వాస వరకు, చివరి రక్తపు బొట్టు వరకు తెలంగాణ అభివృద్ధి కోసం కొట్లాడు తానని రేవంత్ అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టు విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.








# ఓరుగల్లుకు మరో వరం..

- రైల్వే డివిజన్ గా కాజీపేట..
- తెలంగాణలో కొత్త రైల్వే డివిజన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- స్పెషల్ ట్రైన్లు, మరిన్ని రైల్వే వర్క్ షాపులు !
- డీపీఆర్ సిద్ధం చేయాలని రైల్వే అధికారులకు ఆదేశాలు

అక్షరదర్బార్, వరంగల్: ఓరుగల్లు వాసుల కల నెరవేరింది. దశాబ్దాల పోరాటం ఫలించింది. తెలంగాణ ప్రజలకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో కొత్త రైల్వే డివిజన్‌కు ఓకే చెప్పింది. కాజీపేట రైల్వే డివిజన్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. డీపీఆర్ సిద్ధం చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులను రైల్వే శాఖ ఆదేశించింది . ఈ రైల్వే డివిజన్‌తో కాజీపేట నుంచి కొత్త ట్రైన్లు ప్రారంభం కావటంతో పాటుగా.. మరిన్ని రైల్వే వర్క్‌షాపులు రానున్నాయి. మాణిక్‌ఘర్, కొండపల్లి, ఆలేరు సరిహద్దులుగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని సమాచారం.



వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు

- కొందరికి రుణమాఫీ వర్తించలేదు
- ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం
- రైతులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా..
- ఉత్తర తెలంగాణకు తలమానికంగా వరంగల్
- మామునూర్ ఎయిర్ పోర్టుతో మరింత అభివృద్ధి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రిలేరు..
- ఇందిరమ్మ రాజ్యంలో పేదలు, మహిళలకు సంక్షేమ ఫలాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?
- ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి

# మాటిస్తున్నా.. మాఫీ చేస్తా..!

**అక్షర దర్బార్, హన్మకొండ :**

ఓరుగల్లు గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా... సాంకేతిక కారణాల వల్ల కొందరికి రెండు లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు.. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చి రూ. 15 లక్షల లోపు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ. 18 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని చెప్పారు. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు.

**ఆడబిడ్డలకే ప్రముఖ స్థానం ..**

ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి చెప్పారు. పది నెలల ప్రజాపాలనలో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛ పొందారని, ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందారన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ తీసుకుంటున్నారని, దేశంలో ఎక్కడైనా ఈ పథకం అందిస్తున్నారా అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతోందని రేవంత్ అన్నారు.

**రాష్ట్రానికి ఏం కాలేదు..**

" తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. అభివృద్ధిపై చర్చకు బిల్లా – రంగా సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని విమర్శించారు.

**వరంగల్ రూపురేఖలు మారుతాయి**

వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌చార్జి మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులు సాధించి తీసుకొచ్చారని చెప్పారు. మామునూరు విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం ఇప్పటి వరకు ఒకే ఒకటి ఉందన్నారు. వరంగల్, కొత్తగూడెం, రామగుండంకు ఎయిర్‌పోర్టులు రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే కుట్రలో కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులు అడ్డుకుంటే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు.

## రేపు ములుగు, జనగామ జిల్లాలకు మంత్రి జూపల్లి

అక్షరదర్బార్, ములుగు: రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం జనగామ, ములుగు జిల్లాల్లో పర్యటించనున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆయన ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్ గ్రామం వద్ద ఉన్న లక్నవరం సరస్సును సందర్శిస్తారు. లక్నవరం వద్ద జరిగిన అభివృద్ధి పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారు. అనంతరం ఇక్కడి నుంచి జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని



బమ్మెర గ్రామానికి మధ్యాహ్నం మూడు గంటలకు మంత్రి జూపల్లి కృష్ణారావు చేరుకుంటారు. బమ్మెర గ్రామంలో పోతన ప్రాజెక్టును సందర్శించి ఈ ప్రాజెక్టు పనులపై ఆయన సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొంటారు.



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

## ముదిరాజ్ మహాసభ కమిటీలు ఎన్నిక..

అక్షర దర్బార్, మల్హర్ : రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డా. బండ ప్రకాష్ ఆదేశాల మేరకు మండలంలో ముదిరాజ్ మహాసభ మండల కమిటీ, యువజన కమిటీ,గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్, జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ తెలిపారు.ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా కుంట సదానందం ముదిరాజ్, జోడు సది ముదిరాజ్ ,కార్యదర్శి ఇండ్ల మహేందర్ ,ప్రచార కార్యదర్శిగా బోనగిరి లక్ష్మణ్, సహకార కార్యదర్శిగా జోడు శ్రీను ముఖ్య సలహాదారుడుగా జోడి చంద్రయ్య ముదిరాజ్, మహాసభ యువత మండల అధ్యక్షులుగ ఆకుల సతీష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కొంతం దేవేందర్ ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శిగా దుండి రమేష్ ముదిరాజ్ ,ప్రచార కార్యదర్శిగా పేయల సురేష్ ముఖ్య సలహాదారుడుగా ఆకుల నరేష్ కోశాధికారిగా కుంట సతీష్ ముదిరాజ్, మహాసభ తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులుగా బొంతల శంకర్ ,ఉపాధ్యక్షులుగా కుంట భూమయ్య, చిగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చిగిరి సది, కోశాధికారిగా చిగురు కాంతి కుమార్ ,ప్రచార కార్యదర్శిగా ఆకుల సదానందం ,సహాయక కార్యదర్శిగా ఆకుల సది ముదిరాజ్, మహాసభ తాడిచర్ల యువత అధ్యక్షులుగా ముద్రవేణి నితిన్, ఉపాధ్యక్షులుగా గంగుల శ్రావణ్ ,ప్రధాన కార్యదర్శి గోస్కుల ప్రశాంత్ ,కోశాధికారిగా ఆకుల మహేష్ ,ప్రచార కార్యదర్శిగా ఆకుల ఓంకార్, సహాయక కార్యదర్శిగా చొప్పరి రాకేష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కుల కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు ఆకుల నర్సింగ్గం కారుపాకుల శంకర్ గోస్కుల లక్ష్మయ్య సొసైటీ డైరెక్టర్ బోనగిరి ఓదెలు కుల సభ్యులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డ్రగ్స్ సీజ్

అక్షరదర్బార్, మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలో అనుమతి లేని వెటర్నరీ డ్రగ్స్ ను ఔషద నియంత్రణ అధికారులు మంగళవారం సీజ్ చేసారు. గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రూ.లక్ష విలువ చేసే డ్రగ్స్ ను స్వాదీనం చేసుకొని సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. లైసెన్స్ లేకుండా వెటర్నరీ డ్రగ్స్ అమ్మడం నేరమని, విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.



## సభకు భారీగా తరలిన శ్రేణులు

అక్షర దర్బార్, నర్సింహులపేట : హనుమకొండలో తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవ సభకు నర్సింహులపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు సీఎం సభకు తరలి వెళ్లారు.

**నర్సంపేట డివిజన్ నుంచి..**

అక్షర దర్బార్, నర్సంపేట: ప్రజాపాలన విజయోత్సవ సభకు నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం, నర్సంపేట రూరల్ మండలాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం సభ కోసం తరలి వెళ్లారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు బిగ్ షాక్

- జీవో నంబర్ 16 రద్దు..
- గత ప్రభుత్వం జారీచేసిన ఆర్డర్ రాజ్యాంగ విరుద్ధం
- క్రమబద్ధీకరణపై హైకోర్టు సంచలన తీర్పు
- ఆందోళనలో 5,544 ఉద్యోగులు..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దుచేసింది. సెక్షన్ 10 ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. కాగా, నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఈ నేపథ్యం లోనే విచారణ చేపట్టిన హైకోర్టు జీవో 16ను రద్దు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ రాజ్యాంగవిరుద్ధమని స్పష్టంచేసింది.

## మొత్తం 5,544 ఉద్యోగులు..

రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో 2,



909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు (ఒకేషనల్) 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు ఉన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖలో 837 మంది సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు 158 మంది ఫార్మసిస్టులు, 238 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.




# కాళన్న యాదిలో..

- హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం
- జాతికి అంకితమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి
- కళాక్షేత్రం ప్రాంగణంలో ప్రజాకవి విగ్రహావిష్కరణ
- హాజరైన మంత్రులు, ప్రజాప్రతినిధులు
- కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు హర్షం

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండలో అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేర కళాక్షేత్రం ఓరుగల్లులో కొలువుతీరింది. కాళోజీ పేరుతో నిర్మించిన కళా ప్రదర్శనల నిలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కాళోజీ నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ కాళోజీ జీవిత విశేషాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం ప్రారంభించారు. ఆడిటోరియం సందర్శించి లఘుచిత్రాన్ని వీక్షించారు. గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కాళోజీ కళాక్షేత్రానికి పునాదిరాయి వేసినప్పటికీ నిర్మాణం పూర్తికాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 9 నెల వ్యవధిలో రూ.45 కోట్లను కేటాయించి యుద్ధప్రాతిపదికన కాళోజీ కళాక్షేత్రం పనులను చేపట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రమైన హనుమకొండ పట్టణంలో ఉన్న హయగ్రీవా చారి మైదానం ప్రాంగణంలో సువిశాలమైన 4.2 ఎకరాల విస్తీర్ణంలో అహ్లాద వాతావరణంలో 95.548 చదరపు అడుగుల కళాక్షేత్రం నిర్మాణం చేశారు. నాలుగు అంతస్తుల భవనంగా నిర్మించిన ఈ కళా క్షేత్రంలో 1127 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం ఏర్పాటు చేశారు. సెంట్రలైజర్ ఏసీ అధునాతన హంగులతో సౌండ్ సిస్టమ్ థియేటర్ ప్రదర్శనలు, కళారంగ కార్యక్రమాలకు అనువైనదిగా ఈ కళాక్షేత్రాన్ని నిర్మించారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# బుగులోని జాతర హుండీ లెక్కింపు

## ఆదాయం మొత్తం.రూ.12,24,034 లక్షలు

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమల గిరి గ్రామ శివారులో జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర ఆదాయ మొత్తం రూ.12 లక్షల ,24,వేల 034 రూపాయలు వచ్చినట్లు జాతర చైర్మన్ రొంటాల వెంకట స్వామి,ఈవో బిల్ల శ్రీనివాస్ తెలిపారు.ఈనెల 14 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు అయిదు రోజులు బుగులోని జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతర హుండీలను మంగళవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్.కవిత ఆధ్వర్యంలో జాతర ప్రాంగణంలో లెక్కించారు. దీంతో హుండీ ల ద్వారా రూ.5,48,445 లక్షలు రాగా నోట్ల రూపేణా రూ.5,16,825 లు,నాణేల ద్వారా 31,620 లు వచ్చాయని అన్నారు.మొత్తం హుండీల ద్వారా రూ.5,48,445 లు రాగా అలాగే మిశ్రమ వెండి 220 గ్రాములు,ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,73,200 లక్షలు గండ దీపం ద్వారా రూ.8760 లు,కేశ ఖండనం రూ.9580 లు, అర్చన ద్వారా రూ.15,550 లు, తై బజార్ ద్వారా రూ.18,000 లు, టెండర్ల ద్వారా



ఆదాయాన్ని చూపిస్తున్న చైర్మన్,ఈవో

రూ.3,50,500 లు రాగా జాతర మొత్తం ఆదాయం రూ.12,24,034 లక్షలు వచ్చినట్లు తెలిపారు.దీంతో గత సంవత్సరం కన్నా రూ.2,46,000 లు అధికంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లు, జాతర డైరెక్టర్ లు, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీనివాస్, మాజీ జాతర చైర్మన్ కట్ల మధుసూదన్ రెడ్డి, భక్తులు సుంకరి శ్రీధర్, ఆకుతోట తిరుపతి,లంచాని శివ, జాతర సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్..

అక్షర దర్బార్, పరకాల : పరకాల నడికూడ మండలాలు చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా అల్లర్లు జరగకుండా పరకాల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా మమ్ములను అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా సంవత్సరం కాలం గడిచిన దాటువేత ధోరణితో అక్రమ అరెస్టులు చేయడం ఖండిస్తున్నామని నడికూడ సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివ రెడ్డి అన్నారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్లు ఊర రవీందర్ రావు, బుర్ర రాజయ్య, దుమ్మాల శ్రీనివాస్ రావు, రవీందర్ లు ఉన్నారు.



# ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించిన సీఎం

## - వివరాలను తెలుసుకున్న రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో వివిధ జిల్లాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ క్రమంలో పెంబర్తి హస్తకళలు, చెక్క ఎద్దుల బండ్లు, చేర్యాల నకాషి పెయింటింగ్స్ అండ్ మాస్క్స్, ఇంటి అలంకరణ వస్తువులు, చేనేత వస్త్రాలు, నారాయణపేట చీరలు, తదితర స్టాళ్లను పర్యవేక్షించి, ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను, వారు చేస్తున్న బిజినెస్ ల గురించి , టార్నోవర్ తదితర వివరాలను స్టాళ్ల నిర్వాహకులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

# సురేష్ దొరికిండు..

## లగచర్ల ఘటనలో కీలక నిందితుడు అరెస్ట్

అక్షరదర్బార్, హైదరాబాద్ : లగచర్ల ఘటనలో ప్రధాన నిందితుడు సురేష్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఆయన పోలీసుల ముందు లొంగిపోయాడు. కొడంగల్ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు సురేష్‌ను పోలీసులు హాజరుపర్చారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి ఘటనలో



సురేష్ A2గా ఉన్నాడు. కలెక్టర్‌పై దాడికి గ్రామస్తులను రెచ్చగొట్టడంతో పాటు.. అధికారులను కావాలనే గ్రామంలోకి తీసుకెళ్లాడన్న ఆరోపణలు సురేష్‌పై ఉన్నాయి. ఘటన జరిగిన నాటి నుంచి ఆయన పరారీలో ఉన్నాడు.

# ఎస్బీఐలో భారీ చోరీ..

- రూ. 10 కోట్ల విలువైన బంగారం చోరీ
- రాయపర్తి ఎస్బీఐ బ్యాంక్ లో దొంగల బీభత్సం
- గ్యాస్ కట్టర్ తో కిటికీని తొలగించి అపహరణ
- అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ జిల్లాలో దొంగలు రెచ్చిపోయారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్లో సోమవారంరాత్రి భారీ చోరీకి పాల్పడ్డారు. లాకర్లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్తో కిటికీని తొలగించి బ్యాంక్ లోనికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ. 10 కోట్ల విలువచేసే బంగారం అపహరించినట్లు సమాచారం. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ పుటేజ్ ఆదారంగా డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రంగంలోకి దించి దొంగల కోసం వేటకొనసాగిస్తున్నారు.



రాయపర్తి ఎస్ బీఐ బ్యాంకు


పరకాలలో..


నెక్కొండలో ..


నర్సింహులపేటలో..

# మహనీయురాలు ఇందిరాగాంధీ

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

అక్షరదర్బార్, భూపాలపల్లి: దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ 107వ జయంతిని పురస్కరించుకుని భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని ఇందిరాగాంధీ చిత్ర పటం, విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని తెలిసినప్పటికీ దేశ సమగ్రత, సమైకత్య, పటిష్టత కోసం కఠిన నిర్ణయాలు తీసుకుని ఆమె ముందుకు సాగారని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలనను ఆదర్శంగా తీసుకుందని, ఆ మహనీయురాలి స్ఫూర్తితోనే పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాపాలనలో ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా వెలుగు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్

అక్షర దర్బార్,నర్సింహులపేట : సాధారణ మహిళ అసాధారణ శక్తిగా ఎదుగుటకు ఇందిరాగాంధీ ప్రస్థానమే నిదర్శనమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,ఎండి. మహబూబ్ ఖాన్, అలవాల శీను , డప్పు కాటి వెంకన్న, యూత్ అధ్యక్షులు చిర్రా సతీష్, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని, వెంకన్న, ఎరునాగి వెంకన్న, అనిల్, నీలం వెంకన్న, కాస యాకయ్య, రవి,రాజేష్, రేఖ అనిల్,నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో సిఎస్ఐ గడ్డ ఏరియాలో స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి నిదర్శనం ఇందిరాగాంధీ

## మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట : సాధారణ మహిళ అసాధారణ శక్తిగా ఎదుగుటకు ఇందిరాగాంధీ ప్రస్థానమే నిదర్శనమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ


శాయంపేటలో..

కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఓ మహిళగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పేదల నిర్మూలనకు మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చిందం రవి, బాసని శాంత, మారపల్లి కట్టయ్య, బాసరి మార్కండేయ, మరపల్లి రాజేందర్, వరద రాజు, నరేష్ రెడ్డి, శంకరాచారి, రాజు పాల్గొన్నారు.

## నెక్కొండలో..

అక్షర దర్బార్, నెక్కొండ : నెక్కొండలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, లావుడియా తిరుమల నాయక్, చల్లా పాపిరెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, కొత్తకొండ గణేష్, మౌటం కృష్ణంరాజు, తాళ్ల పెల్లి భాస్కర్, పొట్ల పెల్లి వీరస్వామి, ఎండి అఫ్జల్, వనం ఏకాంతం, బానోత్ శ్రీకాంత్ నాయక్, గట్ల వరుణ్, రమేష్, కందిగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# సభ్యత్వ టార్గెట్ ను త్వరగా పూర్తిచేయాలి

అక్షర దర్బార్, శాయంపేట : బీజేపీ సభ్యత టార్గెట్ ను త్వరగా పూర్తిచేసి బూత్ కమిటీలను వేయాలని ప్రతి బూత్ కు 100 సభ్యత్వాలు కచ్చితంగా చేయాలని క్రియాశీల సభ్యత్వం కోసం వ్యక్తిగతంగా 100 సభ్యత్వాలు చేయాలని బీజేపీ శాయంపేట మండల అధ్యక్షులు గడ్డం రమేష్, జిల్లా ఎన్నికల రిటర్న్ అధికారి నంద కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. క్రియాశీల సభ్యత్వం చేసిన వారికి రాష్ట్ర, జిల్లా మండల కమిటీలో తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు మేకల సుమన్, కోమటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నంద కుమార్ యాదవ్

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహులపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్ మామయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న వెంట నే డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ వెలి కట్ట గ్రామానికి చేరుకుని అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.


నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# రాజకీయాలు లేకుండా ప్రజాస్వామ్యం లేదు..

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

అక్షర దర్బార్, వరంగల్ : దేశంలో రాజకీయాలు లేకుండా ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం కాన్ఫరెన్స్ హాల్లో "కులగణన –సామాజిక న్యాయం" అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుకు పాస్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న జనాభా



మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ,ఆర్థిక రంగాల్లో అత్యధిక జనాభా ఉన్న తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమగ్ర కుల గణన నిర్వహిస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా ఒక్క దళిత ఎడిటర్ కూడా లేరని సిద్ధార్థ వరదరాజన్ వెల్లడించారని ఆయన చెప్పారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు మాదిగ,మాలల జనాభా వివరాలు అడిగిందన్నారు. ఈ దేశం ప్రజాస్వామిక దేశం అయిన ఇంకా వ్యాపార వర్గాల చెప్పు చేతల్లోనే పాలకులు కీలుబొమ్మలుగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు లేకుండా ప్రజాస్వామ్యం లేదన్నారు. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ కంకటి రాజారామ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పూర్తయితే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు పాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం జరగలేదని,రిజర్వేషన్లు అందడం లేదన్న అభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలకు క్రాంతిరేఖ అని కొనియాడారు. కార్యక్రమంలో పాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ డి శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, కంజర్ల నరసింహా రాములు, పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

# బీజేపీలో యువతకు పెద్దపీట

## పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షరదర్బార్, ఖానాపురం: బీజేపీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖానాపురం మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండా నుండి లవన్ నాయక్ గారి ఆధ్వర్యంలో పూల్ సింగ్, బన్నీ, అజిత్, లోకేష్, గణేష్, కుమార్, సురేష్, సతీష్, మోహన్, వంశీ మరియు సుభాష్, అలాగే విరితో పాటు ఇంకా 25 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, తవుటు రమేష్, ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్, సహదేవ్, మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువ మోర్చా మండల చెన్నారావుపేట మండల అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, మరియు పార్టీ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎస్జీఎఫ్ క్రీడల్లో 'ఆదర్శ' విద్యార్థినికి బ్రౌంజ్ మోడల్

## అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

అక్షర దర్బార్, నర్సింహుల పేట : సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగిన అండర్ –19 తైక్వాండో స్టేట్ లెవల్ కాంపిటీషన్ లో నర్సింహులపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని కైత కేజియా అత్యంత ప్రతిభ కనబర్చి బ్రౌంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో మెడల్ సాధించిన విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా పాఠశాల పిజికల్ డైరెక్టర్ శీనును అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి

అక్షర దర్బార్,శాయంపేట : ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు. శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల దాట వేస్తుందని మండిపడ్డారు.

## శాఖ కార్యదర్శిగా చిలకల కొమరయ్య

సిపిఎం శాయంపేట (ప్రగతి సింగారం) శాఖ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ చిలకల కొమరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తెలిపారు. గత 40 ఏళ్ల నుంచి సిపిఎం



మాట్లాడుతున్న తిరుపతి

పార్టీలో పనిచేస్తూ ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన కొమురయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు. కమిటీ సభ్యులుగా మాదాసు తిరుపతి, బల్ల రవి, కొమురయ్య, ఎల్లయ్యను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రాజయ్య, సమ్మయ్య, వెంకటయ్య, మల్లయ్య ,లు పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పుట్ట మధుపై హత్యకుట్రపై విచారణ జరిపించాలి

## పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

అక్షర దర్బార్,మహదేవపూర్ : మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పై హత్య కుట్రపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ నాయకుడైన పుట్టమధు హత్యకు కుట్ర పన్నిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ముగియగానే పుట్ట మధు గన్ మెన్ లను ప్రభుత్వం తొలగించిందని వెంటనే గన్ మెన్లను నియమించి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల పార్టీ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, కదార్ల శంకర్, తడకల రమేష్, మహేష్ పాల్గొన్నారు.

# 23 నుంచి దివ్యాంగులకు క్రీడా పోటీలు

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.శిరీష

అక్షర దర్బార్, మహబూబాబాద్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీల్లో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం 10–17 ఏళ్లలోపు, సీనియర్ విభాగంలో 18–54 సంవత్సరాలు వారికి షాట్ పుట్, చెస్, క్యారమ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9133415312 సంప్రదించాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్

అక్షర దర్బార్, దుగ్గొండి: కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈనెల 26న వరంగల్ పట్టణంలో జరిగే భారీ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ నర్ర ప్రతాప్ అక్కనపెల్లి యాదగిరి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి మొగిలి ప్రతాపరెడ్డి సుధమల్ల భాస్కర్ ఇంద్రసేనారెడ్డి ఎంఏ పాషా, జిల్లా కన్వీనర్ కుసుంబాబాబూరావు, ఐఎఫ్టీయూ జిల్లా బాధ్యుడు గంగుల దయాకర్, కార్మిక రైతు సంఘాల నాయకులు కాసు మాధవి సుంచు జగదీశ్వర్ మాలోత్ సాగర్ ఐతం నగేష్ జి ఓదేలు హసీనా యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న పెద్దారపు రమేష్